RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి
# ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 315 పేజీలు - 04 వెల - 05/- శుక్రవారం 26 జూలై 2024

# వైసీపీ పాలనలో శాంతి భద్రతలకు విఘాతం..!

- రాజకీయాల్లో జగన్? లాంటి వ్యక్తి అనర్హుడు..
- వైఎస్సార్సీపీ పాలనలో శాంతిభద్రతలపై శ్వేత పత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు.
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచన మేరకు వచ్చే సెషన్‌లో లా అండ్ ఆర్డర్‌పై ప్రత్యేక చర్చ
- తన రాజకీయ చరిత్రలో జగన్ లాంటి వ్యక్తిని ఎక్కడా చూడలేదన్న చంద్రబాబు.
- జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండేందుకు అనర్హులు అని స్పష్టం చేశారు.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 25:
వైఎస్సార్సీపీ పాలనలో అదుపు తప్పిన శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఇదే విషయమై హెూం మంత్రి అనిత మండలిలో శ్వేతపత్రం విడుదల చేశారు. శాంతిభద్రతలు విఫలమయ్యాయని వైఎస్సార్సీపీ నేతలు దిల్లీలో నిరసన తెలుపుతున్నారు.. లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వర్తించడం ఎన్డీఏ ప్రభుత్వం బాధ్యత.. తప్పుడు రాజకీయాలు చేస్తే సహించం అని చంద్రబాబు హెచ్చరించారు. గతంలో కొన్ని గ్రామాలకే ఫ్యాక్షనిజం పరిమితమైందన్న చంద్రబాబు వాటిపై శ్రద్ధపెట్టి శాంతిభద్రతలు అదుపు చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో మత ఘర్షణలను ఉక్కుపాదంతో అణచివేశామని, మతసామరస్యానికి విఘాతం లేకుండా చేయడంతో అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని తెలిపారు. నాగరిక ప్రపంచంలో వామపక్ష తీవ్రవాదం మంచిది కాదని, గ్రేహౌండ్స్, ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఏపీలో చాలావరకు వామపక్ష తీవ్రవాదం నియంత్రించామని చెప్పారు. సీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయాలనే దృఢసంకల్పంతో వెళ్లామని, రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా పోవడానికి టీడీపీ కారణమని పేర్కొన్నారు.

మిగతా 2లో

# ప్రతి జిల్లాలోనూ ఈ వ్యర్థాల రీసైకిల్ యూనిట్లు ఏర్పాటు

**దేశంలో ఈ వ్యర్థాలు ఉత్పత్తి చేసే తొలి 3 రాష్ట్రాల్లో ఏపీ లేదు.!**
**-ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 25:
శాసనసమండలి సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండలి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఈ వ్యర్థాల తొలగింపునకు తీసుకున్న చర్యలపై ఎమ్మెల్సీలు ప్రశ్నలు వేశారు. వీటికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాలోనూ ఈ వ్యర్థాల రీ సైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని పవన్? తెలిపారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.దేశంలో ఈ వ్యర్థాలు అధికంగా ఉత్పత్తి చేసే మొదటి మూడు రాష్ట్రాల్లో ఏపీ లేదని పవన్ కల్యాణ్ తెలిపారు. వీటిని సమర్థంగా తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ వ్యర్థాలను సేకరించి రీ సైక్లింగ్ చేసేందుకు అని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్?లో పలు చోట్ల రీ సైకిల్? యూనిట్లు నెలకొల్పడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాలోనూ వీటిని ఏర్పాటు చేస్తామని పవన్ కల్యాణ్ వెల్లడించారు.మరోవైపు మోనజైట్, సిలికాన్‌ను ప్రైవేట్ ఏజెన్సీలకు అక్రమంగా విక్రయంపై ఎమ్మెల్సీలు ప్రశ్నలు వేశారు. వీటికి గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిచ్చారు. గార, భీమిలి బీచ్‌లో అక్రమ తవ్వకాలు జరిగిన మాట వాస్తవమేనని కొల్లు రవీంద్ర చెప్పారు. ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టి తవ్వకాలు జరిపి దోచుకున్నారని తెలిపారు. గోపాలకృష్ణ ద్వివేది, వెంకటరెడ్డి స్వయంగా వెళ్లి ఒప్పందాలు చేసుకున్నారని ఆయన ఆరోపించారు.



# మద్యం కుంభకోణం పరారీలో ఉన్న వాసుదేవరెడ్డిపై లుక్ అవుట్ నోటీసులు.!

-వాసుదేవరెడ్డి కోసం గాలిస్తున్న సీఐడీ ప్రత్యేక బృందాలు.
-విదేశాలకు వెళ్లే అవకాశం ఉందన్న సమాచారంతో అప్రమత్తం.
-కీలక ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, కీలక పత్రాలు చోరీ చేశారన్న అభియోగాలు.

2లో

# వివేకా హత్యకేసులో దస్తగిరి సాక్షి మాత్రమే..: సీబీఐ కోర్టు.!

**-మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం**
**-తనను సాక్షిగా పరిగణించాలంటూ 4వ నిందితుడిగా ఉన్న దస్తగిరి సీబీఐ కోర్టులో పిటిషన్**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 25:
మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితుడిగా ఉన్న దస్తగిరిని సీబీఐ కోర్టు సాక్షిగా పరిగణించింది. ఈ మేరకు దస్తగిరి దాఖలు చేసిన పిటీషన్‌ను అనుమతిస్తూ నిందితుల జాబితా నుంచి ఆయన పేరును తొలగిస్తూ సీబీఐ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్ వివేకా హత్య కేసులో దస్తగిరి 4వ నిందితుడిగా ఉన్నారు. తనను నిందితుల జాబితా నుంచి తొలగించి సాక్షిగా పరిగణనలోకి తీసుకోవాలంటూ షేక్ దస్తగిరి దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి డాక్టర్ టీ రఘురాం విచారణ చేపట్టి ఉత్తర్వులు జారీ చేశారు.

మిగతా 2లో





# టీచర్ల అక్రమ బదిలీలు రద్దు.!




ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై25:
గత ప్రభుత్వంలో ఎన్నికలకు ముందు హడావిడిగా చేసిన అక్రమ బదిలీలను రద్దుచేస్తున్నట్టు పాఠశాల విద్యాశాఖ తెలిపింది. దీనికి సంబంధించిన రాటిఫికేషన్ ఫైలును ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు తిరస్కరించారు. ఆ ఆదేశాలను అమలుచేయాలంటూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆర్జేడీలు, డీఈవోలను ఆదేశిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. దీంతో 917 మంది టీచర్ల బదిలీలు రద్దు అవుతాయి. ఎన్నికలకు ముందు బదిలీ చేస్తూ ఆర్డర్లు ఇచ్చినా ఎన్నికల కోడ్ రావడంతో వారిని రిలీవ్ చేయలేదు. అలాగే అప్పటి సీఎం జగన్ ఆ ఫైలును రాటిఫై చేయలేదు. తాజాగా ఆ ఫైలును సీఎం తిరస్కరించారు.



# నేడు ఢిల్లీకి సీఎం

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 25:
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (జులై 26) ఢిల్లీకి వెళ్లనున్నారు. రాత్రి 8 గంటలకు ఢిల్లీ చేరుకోనున్న చంద్రబాబు జూలై 27న ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొంటారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఏపీకి సంబంధించిన పలు అంశాలపై సీఎం చంద్రబాబు గళం విప్పనున్నారు.ముఖ్యంగా పోలవరం అంశాన్ని కేంద్రం పెద్దల ముందు ప్రస్తావించనున్నారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేయనున్నారు. ప్రాజెక్టు ఎత్తును తగ్గించకుండా గత ఆదేశాల మేరకు ప్రాజెక్టుకు కట్టుబడి ఉండాలని నీతి ఆయోగ్ సమావేశం అనంతరం అదే రోజు సాయంత్రం విజయవాడకు తిరిగి రానున్నారు.



# జగన్ ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల జారీలో భారీగా అవినీతి.!

-సీఎంతో చర్చించి విచారణ కమిటీలు వేస్తామన్న మంత్రి నారాయణ.

# ఏపీలో విడుదల చేస్తున్న శ్వేతపత్రాల్లోని అంశాలపై విచారణ జరిపించాలి.!

**-ఎంపీ సీఎం రమేశ్.**
**-బడ్జెట్ లో కేటాయింపులు చేసి ఏపీకి ఆక్సిజన్ అందించారని వెల్లడి.**
**-జగన్ ఒక్క చాన్స్ ఇస్తే రాష్ట్రం మొత్తం దోచేశారని విమర్శలు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 25:
అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ నేడు కేంద్ర బడ్జెట్ పై లోక్ సభలో ప్రసంగించారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులు చేసి ఆక్సిజన్ అందించారని కొనియాడారు. జగన్ కు ఒకసారి అవకాశం ఇస్తే రాష్ట్రం మొత్తం దోచేశారని... ల్యాండ్, శాండ్, మైనింగ్, లిక్కర్ లో దోపిడీ చేశారని విమర్శించారు.
ఒక ఆర్థిక ఉగ్రవాది సీఎం అయితే రాష్ట్రం ఎలా నష్టపోతుందో చూశామని సీఎం రమేశ్ పేర్కొన్నారు. జగన్ దోపిడీకి సహకరించిన అధికారులపై కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీలో జరిగినట్టు మరే రాష్ట్రంలోనూ జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏపీలో విడుదల చేస్తున్న శ్వేతపత్రాల్లోని అంశాలపై విచారణ జరిపించాలని సీఎం రమేశ్ డిమాండ్ చేశారు.

# వైసీపీ పాలనలో శాంతి భద్రతలక విఘాతం..!

**(మొదటి పేజీ తరువాయి)**

తమ పాలనలో రౌడీలపై ఉక్కుపాదం మోపామని, పీడీ చట్టం ప్రయోగించామని సీఎం తెలిపారు. దాదాపు 14,770 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాని, పోలీసులు బాధ్యతగా పనిచేయాలని బాడీ వోర్న్ కెమెరాలు పెట్టామని, చోరీల నియంత్రణకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. సమావేశాల పర్యవేక్షణకు మొబైల్ కమాండ్ కంట్రోల్ కేంద్రాలు పెట్టామన్న సీఎం నేరాలు, దొంగతనాలు జరగకుండా ముందుగానే పట్టుకునే వ్యవస్థ తెచ్చామన్నారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ తీసుకువచ్చామని, శాంతిభద్రతల నిర్వహణతో ప్రతి ఒక్కరిలో నమ్మకం వచ్చిందని చంద్రబాబు తెలిపారు.

ఐదేళ్లలో రాజకీయాలను ఉపయోగించుకుని ఫ్యాక్షన్ నియోజకవర్గాలుగా చేశారని చంద్రబాబు మండిపడ్డారు. వైఎస్సార్సీపీ పాలనలో పోలీసు వ్యవస్థను పూర్తిగా విధ్వంసమైందని చంద్రబాబు తెలిపారు. పోలీసుల అండతో ప్రజాస్వామ్య పునాదులపై దాడులు చేశారని, గత పాలనలో ఎంతో మంది మానసికంగా, శారీరకంగా మనోవేదన పడ్డారని సీఎం చంద్రబాబు అన్నారు. మండలిలో 3 రాజధానుల బిల్లు విషయంలో దుర్మార్గంగా ప్రవర్తించారని, ఛైర్మన్ పనిచేయకుండా చేసి గొడవపడ్డారని అన్నారు. గత పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమైందన్న చంద్రబాబు ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు పోలీసులు ఆయుధంగా మారారన్నారు. పోలీసులు అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై నిబంధనలు ఉల్లంఘించారని చెప్పారు. వైఎస్సార్సీపీ నేతలతో విభేదిస్తే పోస్టింగ్ లేకుండా వీఆర్‌లో ఉంచేవారని, ఐదేళ్లపాటు వీఆర్‌లో ఉన్న అధికారులు కూడా ఉన్నారని వెల్లడించారు.

బాబ్లీ కేసు తప్ప తనపై గతంలో ఎప్పుడూ కేసులు లేవని, వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక ఏకంగా 17 కేసులు పెట్టారని చంద్రబాబు తెలిపారు. తనతో పాటు పవన్ కల్యాణ్‌పై ఏడు కేసులు పెట్టారన్న సీఎం.. ప్రతిపక్ష నేతలను అణచివేసేందుకు యత్నించారని అన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డిపై అతి ఎక్కువగా 60కి పైగా కేసులు పెట్టారని, పల్లా శ్రీనివాసరావు ఇంటిని కూల్చివేసే పరిస్థితి తీసుకురావడంతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ వచ్చిందని గుర్తు చేశారు. పులివెందులలో పోటీ చేసిన రవీంద్రనాథ్‌పై కేసుపెట్టి జైలులో పెట్టారని, సంగం డెయిరీలో అక్రమాలు జరిగాయంటూ ధూళిపాళ్లను జైలులో ఉంచారని, ప్రభుత్వాధికారులపై దాడి చేశారని కూన రవికుమార్‌పై, మహిళా నేతలపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టారని వివరించారు. ఫర్నీచర్ దుర్వినియోగం చేశారని కోడెల శివప్రసాదరావుపై 18 కేసులు పెట్టారని, ఆ అవమానంతో కోడెల ఆత్మహత్యకు పాల్పడ్డారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నాటి సీఎం ఇంట్లో ఇప్పుడు కూడా ప్రభుత్వ ఫర్నీచర్ ఉంది అని గుర్తు చేశారు. వంగలపూడి అనిత, అయ్యన్నపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార యత్నం కేసులు పెట్టారని, అచ్చెన్న ఆరోగ్యం సరిగా లేకపోయినా 600 కి.మీ వాహనంలో తిప్పారని తెలిపారు. సంబంధం లేకపోయినా ప్రశ్నాపత్రం లీకైందని నారాయణపై కేసుపెట్టడంతో పాటు రఘురామను లాకప్‌లో చిత్రహింసలు పెట్టి వీడియో చూసి నాటి సీఎం పైశాచిక ఆనందం పొందారని వాపోయారు. ఐదేళ్లు సొంత నియోజకవర్గానికి ఎంపీ రఘురామ వెళ్లకుండా చేశారన్న సీఎం.. రఘురామకు సొంత నియోజకవర్గంలో కూడా భద్రత లేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంతో పాటు జనసేన కార్యాలయాలపై దాడులు జరిగాయని సీఎం తెలిపారు. జై జగన్ అనలేదని తోట చంద్రయ్యను దారుణంగా చంపారని, డ్రైవర్‌ను చంపి వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేశారని తెలిపారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ హయాంలో 300 మంది బీసీలను హత్య చేశారని వివరించారు. టీడీపీ కార్యకర్తలపై 2560 కేసులు నమోదు చేశారని చంద్రబాబు చెప్పారు. ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను నియంత్రించడానికి జీవో 1 తీసుకొచ్చారని, వైఎస్సార్సీపీ హయాంలో జనసేన నేతలు, కార్యకర్తలపై 206 కేసులు, జగన్ సీఎంగా ఉన్నప్పుడు సొంత చెల్లెలైన షర్మిలపై కూడా 2 కేసులు పెట్టారని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను సందర్శించేందుకు అంగళ్లు ప్రాంతానికి వెళ్లిన తనపై కేసులు పెట్టారని చంద్రబాబు గుర్తు చేశారు. కొవిడ్ వేళ మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌పై, సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేసిన టీచర్లపై, మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టారని సీఎం తెలిపారు. టీచర్లపై పెట్టిన అక్రమ కేసులపై సమీక్షిస్తానని స్పష్టం చేశారు. బాధలు చెప్పుకోవడానికి జగన్ ఇంటికి వెళ్తే ఆరుద్రను చిత్రహింసలు పెట్టారుని, గతంలో జగన్ ఇంటి సమీపంలోనే ఓ మహిళపై సామూహిక అత్యాచారం జరిగినా స్పందించలేదన్నారు. దొంగతనం నెపం వేసి అబ్దుల్ సలాం మరణానికి కారణమయ్యారని, జగన్ హయాంలో దేవాలయాలపై దాడులు, అంతర్వేది రథాన్ని తగలబెట్టారని శ్వేతపత్రంలో పేర్కొన్న అంశాలను వెల్లడించారు.

వివేకా హత్య కేసులో మ్నొదట గుండెపోటు అని, తర్వాత హత్య అన్నారని, అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు సీబీఐ వెళ్తే అడ్డుకున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. దేశంలో అత్యంత సీనియర్ నాయకుడిని అని చెప్తూ.. తన రాజకీయ చరిత్రలో జగన్ లాంటి వ్యక్తిని ఎక్కడా చూడలేదని చంద్రబాబు అన్నారు. టాటా, రిలయన్స్ సంస్థల అధినేతలకంటే ఎక్కువ సంపాదించాలనేదే జగన్ కోరిక.. జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండేందుకు అనర్హులు అని చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా, లా అండ్ ఆర్డర్‌పై మరింత లోతుగా చర్చించాలని, అసెంబ్లీలో మరో సెషన్ నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా సీఎం మద్దతుగా స్పందించారు. లా అండ్ ఆర్డర్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, వచ్చే సెషన్‌లో లా అండ్ ఆర్డర్‌పై ప్రత్యేక చర్చ పెడదామన్నారు. శాంతిభద్రతల విషయంలో ఏపీని దేశంలో అగ్రస్థానంలో నిలబెడతామని, రాజకీయ ప్రేరేపిత కేసులపై సమీక్షిస్తామని తెలిపారు. అక్రమ కేసులు పెట్టిన అధికారులను శిక్షించేందుకు సిద్ధం అని స్పష్టం చేశారు. అధికారులు చట్టాన్ని గౌరవించినప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయన్న చంద్రబాబు ఎన్డీఏ సభ్యులు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే పరిస్థితిని తీసుకురావద్దని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా శిక్షిస్తామని చెప్పారు. తనకు ప్రాణసమానమైన కార్యకర్తలను పోగొట్టుకున్నానని చెప్తూనే కక్ష సాధింపులు తీర్చుకునేందుకు మనకు ప్రజలు అధికారం ఇవ్వలేదన్నారు. అక్రమ కేసులపై కమిషన్ వేసేందుకు ఆలోచిస్తున్నానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## వాసుదేవరెడ్డిపై లుక్ అవుట్ నోటీసులు.!

ఆంధ్రప్రగతి నంద్యాల జులై 25:
ఏపీ మద్యం కుంభకోణంలో అభియోగాలు ఎదుర్కొంటున్న ఏపీ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్‌బీసీఎల్) గత ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి డి. వాసుదేవరెడ్డి నెలన్నర రోజులుగా పరారీలో ఉన్నారు. ఇప్పటికే పలు అభియోగాలు ఎదుర్కొంటున్న ఆయన కోసం సీఐడీ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. వాసుదేవరెడ్డి విదేశాలకు వెళ్లే అవకాశం ఉందన్న సమాచారంతో లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. అజ్ఞాతంలో ఉన్న ఆయన మరోవైపు అరెస్టు నుంచి తప్పించుకునేందుకు తన న్యాయవాదులతో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

విజయవాడలోని ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి కీలక ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, ఇతర కీలక పత్రాలు చోరీ చేశారన్న ఫిర్యాదుతో జూన్ 6న సీఐడీ అధికారులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఆ తర్వాతి రోజే హైదరాబాద్‌లోని వాసుదేవరెడ్డి ఇంట్లో సీఐడీ సోదాలు నిర్వహించింది. అప్పటికే ఆయన పరారయ్యారు.

## వివేకా హత్యకేసులో
## దస్తగిరి సాక్షి మాత్రమే..: సీబీఐ కోర్టు.!

**(మొదటి పేజీ తరువాయి)**

4వ నిందితుడిగా ఉన్న దస్తగిరిని సాక్షుల జాబితాలో 110వ సాక్షిగా పేర్కొన్నారన్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సాక్షిగా ఉన్న వ్యక్తిని నిందితుల జాబితాలో ఉంచడం సరికాదని అన్నారు. దస్తగిరి అప్రూవర్‌గా మారడంతో కోర్టు క్షమాభిక్ష ప్రసాదించిందని గుర్తు చేశారు. దీన్ని సవాలు చేస్తూ ఇతర నిందితులు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు, సుప్రీం కోర్టులు సైతం కొట్టివేశాయని అన్నారు. అందువల్ల నిందితుల జాబితా నుంచి తొలగించాలని కోరారు. దస్తగిరి అప్రూవర్‌గా మారారని, అందువల్ల సాక్షిగా పరిగణనలోకి తీసుకున్నామని సీబీఐ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆయనను నిందితుల జాబితా నుంచి తొలగించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. ఈ వాదనలతో సీబీఐ కోర్టు ఏకీభవిస్తూ దస్తగిరి పిటిషన్‌ను అనుమతించింది. దస్తగిరి పేరును నిందితుల జాబితా నుంచి తొలగించాలని ఆదేశించారు. దీనిపై ఇతర నిందితుల తరపు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒకసారి కాగ్నిజెన్స్ తీసుకుంటూ జారీ చేసిన ఉత్తర్వులను ఇదే కోర్టు పునఃసమీక్షించజాలదని, అంతేకాకుండా నిందితుడికి ఇచ్చిన క్షమాభిక్షను సవాలు చేస్తూ హైకోర్టులో రెండు పిటిషన్లు పెండింగ్?లో ఉన్నాయని, అందువల్ల దస్తగిరి పిటిషన్‌ను కొట్టివేయాలని అన్నారు. ఈ వాదనలను సీబీఐ కోర్టు తోసిపుచ్చింది.

## వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన
## దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం.!

**-రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 25:
వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గురువారం నాడు శాసనసభలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ మేరకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ... టీడీపీ హయాంలో దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రద్దు చేసి జగన్ రెడ్డి వారి పొట్ట కొట్టారని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులకు అడుగడుగునా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వైసీపీ పాలనలో ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఎస్సీ ఎస్టీల కోసం నూతన పారిశ్రామిక విధానం అమలు చేయలేదని విమర్శించారు. బి %డ% సి కేటగిరి కింద మెడికల్ సీట్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయలేదన్నారు. అసైన్డ్ భూముల బదలాయింపు నిషేధ చట్టం అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. అట్రాసిటీ కేసుల్లో నిందితులకు 41 సీఆర్పీసీ కింద స్టేషన్ బెయిల్ మంజూరు చేశారని అన్నారు. ఎస్సీలకు ఇళ్ల నిర్మాణం కోసం టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన రూ.50,000/- అదనపు ఆర్థిక సహాయాన్ని




కూడా నిలిపేశారని వివరించారు.

ఉద్యోగాల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ చట్టం సక్రమంగా అమలు కాలేదు. ఎస్సీలకు పథకాల అమలులో ప్రాధాన్యత ఇవ్వలేదు. ఎస్సీ నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ఉన్న అమరావతి రాజధాని నిర్మాణం నిలిపేశారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. దళితులకు మేనమామ అని చెప్పుకునే జగన్ రెడ్డి కంసమామలా మారి వారికి ద్రోహం చేశారని అన్నారు. అందుకే దళితులు తిరగబడి రాష్ట్రంలో వైసీపీని తరిమి కొట్టారని అన్నారు.

గత టిడిపి హయాంలో దళితులకు అన్ని విధాల మేలు చేశామని మంత్రి అన్నారు. 2014 – 2019 లో ఐఎస్ బి సెక్టార్, పశుసంవర్ధక శాఖ కింద బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా 60 శాతం సబ్సిడీతో రూ.2716.70 కోట్లతో 2,02,414 మంది ఎస్సీలకు ప్రయోజనం చేకూర్చామని తెలిపారు. భూమిలేని పేదలకు భూమి కొనుగోలు పథకం ద్వారా రూ. 197 కోట్లతో 2,518 మందికి 2360.77 ఎకరాల భూమి పంపిణీ చేశామని, %చీూఖీఐజ% కింద రూ. 552.55 కోట్లతో 10,634 మంది ఎస్సీ యువతకు ఇన్నోవా కార్లు, రవాణా రంగంలో అధిక విలువ గలిగిన ప్రాజెక్ట్ ఆధారిత యూనిట్లు అందించామన్నారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా ద్వారా రూ. 29.39 కోట్లతో 669 మందికి ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు లాంటి మెట్రోపాలిటన్ సిటీల్లో ఉచితంగా సివిల్స్ కోచింగ్ అందించామని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా రూ.165.29 కోట్లతో 23,389 మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించమన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి కింద రూ.32.23 కోట్లతో 437 మంది విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించామని మంత్రి స్పష్టం చేశారు. కానీ జగన్ రెడ్డి మాత్రం ఆ పథకానికి అంబేద్కర్ పేరు మార్చి తన పేరు పెట్టుకుని అంబేద్కర్ నే అవమానించారని అన్నారు. పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలన్నీ త్వరలోనే తిరిగి పునరుద్ధరిస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

## జగన్ ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల జారీలో భారీగా అవినీతి.!

**-తణుకు, విశాఖ, గుంటూరు, తిరుపతిలో భారీగా అక్రమాలు.**
**-అధికారులతో పాటు నేతల ప్రమేయం ఉంటే చర్యలు తప్పవు.**
**-సీఎంతో చర్చించి విచారణ కమిటీలు వేస్తామన్న మంత్రి నారాయణ.**
**-అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి పొంగూరు నారాయణ సమాధానం.**




ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 25:
రాష్ట్రంలో టీడీఆర్ బాండ్ల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని అసెంబ్లీ వేదికగా స్పష్టం చేసారు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ..బాండ్ల జారీ వెనుక అధికారులున్నా, రాజకీయ నాయకులున్నప్పటికీ చర్యలు తీసుకుంటామని ప్రకటించారు..గత ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీఆర్ బాండ్ల జారీ చేసిన పట్టణాల వివరాలు, జరిగిన అక్రమాలు,ప్రభుత్వం తీసుకున్న చర్యలపై టీడీపీ సభయులు అరిమిల్లి రాధాకృష్ణ,మద్దులూరి మాలకొండయ్య ప్రశ్నలు అడిగారు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పురపాలక శాఖ మంత్రి ఆయా ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.2019 నుంచి 2024 వరకూ రాష్ట్రవ్యాప్తంగా పలు పట్టణాల్లో 3వేల301 టీడీఆర్ బాండ్లు జారీ చేసారని చెప్పారు.తణుకు,విశాఖపట్నం,గుంటూరు,తిరుపతి లో టీడీఆర్ బాండ్ల జారీలో ఆరోపణలు వచ్చాయన్న మంత్రి అక్కడ.టీడీఆర్ బాండ్ల జారీలో భారీగా అవకతవకలు జరిగినట్లు గుర్తించామన్నారు.ఆయా ప్రాంతాల్లో జరిగిన అక్రమాలపై శాఖా పరమైన విచారణ తో పాటు ఏసీబీ విచారణ కూడా జరుగుతుందన్నారు..ఇప్పటికే తణుకులో శాఖాపరమైన విచారణ పూర్తయిందని ఏసీబీ విచారణ జరుగుతుందన్నారు.విచారణ నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామన్నారు మంత్రి నారాయణ తణుకులో చదరపు గజం విలువ 4వేల500 రూపాయిలు ఉంటే స్థలం కోల్పోయిన ప్రాంతానికి బదులు దానికి 1.4 కిమీ దూరంలో ఉండే మరొక ఇంటి నెంబర్ వేసి 22000 ధరతో బాండ్లు జారీ చేసినట్లు మంత్రి చెప్పారు.తణుకులో 29 బాండ్ల జారీ ద్వారా 27.96 ఎకరాలు 63 కోట్ల24 లక్షలు ఇవ్వాల్సి ఉండగా 754 కోట్ల 67 లక్షలకు బాండ్లు జారీ చేసారని చెప్పారు.అంటే ఒక్క తణుకులోనే 691 కోట్ల 43 లక్షల స్కాం జరిగినట్లు శాఖా పరమైన నివేదిక ఇచ్చినట్లు మంత్రి వివరించారు.తణుకులో ఇప్పటికే ముగ్గురు అధికారులను సస్పెండ్ చేసినట్లు సభలో వెల్లడించారు మంత్రి. ఇక తిరుపతిలో జరిగిన భారీ స్కాంపై నాలుగు సార్లు విచారణ వేసినా కమిషనర్ సరిగా స్పందించలేదన్నారు. మరోసారి తిరుపతిలో జరిగిన టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణ కమిటీ వేస్తామని చెప్పారు.రాబోయే 15 రోజుల్లో బాండ్ల జారీని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ చేస్తామని ఎలాంటి విచారణ జరపాలనేది సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు మంత్రి.అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు ఎవరున్నా చర్యలు తీసుకుంటామని ఎక్కడా రాజీ పడేది లేదని రాబోయే రోజుల్లో పగడ్బందీగా ముందుకెళ్తామని చెప్పారు..

భవిష్యత్తులో కూడా అక్రమాలు జరగకుండా ల్యాండ్ వాల్యూ ఇష్టానుసారం కాకుండా రిజిస్ట్రేషన్ వాల్యూ ప్రకారం లింక్ చేసేలా ముందుకెళ్తున్నట్లు మంత్రి సభ్యులకు తెలిపారు..

మంత్రి నారాయణ సమాధానం తర్వాత సభలో మాట్లాడిన తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ టీడీఆర్ బాండ్ల జారీ వెనుక సూత్రధారిగా ఉన్న మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపైనా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 26 జూలై 2024

## మదనపల్లి ప్రభుత్వ కార్యాలయంలో ఫైళ్ల దగ్ధం చేసిన వారి పై

# కఠినమైన చర్యలు తీసుకోవాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాలజూలై 25: మదనపల్లి ప్రభుత్వ కార్యాలయంలో ఫైలు దగ్ధం చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి. అటువంటి వారిని తీవ్రంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్రంలో జరగడం వల్ల రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం లేకుండా పోతుందని ఇంకొకసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తా ఉంది



గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికే గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఇటువంటి సంఘటనలకు ప్రోత్బలం వివరిస్తూ విచక్షణారహితంగా పాల్పడుతున్నారని ఈ రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలిసినప్పటికీ ప్రభుత్వం వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని చట్టం ద్వారా శిక్షించాల్సిన అవసరము ఎంతైనా ఉంది అటువంటి వారిని క్షమించి వదిలేయడం వల్ల ఈ రాష్ట్రంలో ఒక అరాచక శక్తులు విజృంభించే అవకాశం ఎంతైనా ఉంది రాష్ట్రంలో తీవ్ర సంచలనం రేపిన అన్నమయ్య జిల్లా మదనపల్లిలో అనుమానస్పద అగ్ని ప్రమాదంగా సృష్టించి రెవెన్యూ కార్యాలయంలో అర్ధరాత్రి సమయం లో చెల్లరేగిన మంటల్లో కీలకమైన 20ఏ 21 %ూా%22 ఏ.

ఫైల్లు హార్డ్ డిస్కు కాలిపోవడం ప్రభుత్వ ఉద్యోగులపై అనుమానం రేకిత్తిస్తోంది ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో మరి ఎక్కడ కూడా పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు పోలీసు యంత్రాంగము పటిష్టమైన చర్యలు చేపట్టాలని చెప్పి కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకట్టు వాసు పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో విస్తృతంగా ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ కార్యక్రమాలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 25:
నంద్యాలలో విస్తృతంగా అల్ ఇండియా మిల్లి కౌన్సిల్ కార్యక్రమాలు నిర్వహిస్తామని కౌన్సిల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిఎం గౌస్, హాఫిజ్ సలీమ్ పర్వేజ్ లు తెలిపారు. గురువారం ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా సమావేశం ఎన్జీవోస్ కాలనీలోని జిల్లా అధ్యక్షులు జిఎం గౌస్ అధ్యక్షతన మిల్లి కౌన్సిల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా గవర్నర్ మౌలానా అబ్దుల్ మజీద్, అధ్యక్ష, కార్యదర్సులు జిఎం గౌస్, హాఫిజ్ సలీమ్, ప్రచార కార్యదర్శి ఉస్మాన్ బాషాలు మాట్లాడుతూ ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ రాబోయే కాలంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బాలికలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, పేదల అభ్యున్నతికి ఆపన్న హస్తం అందించేందుకు రుణ సదుపాయాలు, ప్రజల్లో అవగాహనా సదస్సులు నిర్వహించడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ రాష్ట్ర పోలిటకల్ కార్యదర్శిగా పఠాన్ మస్తాన్ ఖాన్ ను ఎంపిక చేసినట్లు నియామాకపత్రం అందజేశారు.రాబోయే ఆగస్టు నెల 25వ తేది జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిల్లి కౌన్సిల్ జిల్లా కమిటీ సభ్యులు కానాల రజాక్, వెలుగోడు మౌలానా నయీమ్, మౌలానా సులేమాన్ ఆత్మకూరు, నంద్యాల నుండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల బారిన పడకుండా ప్రజలను కాపాడాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 25: నంద్యాల పట్టణంలోని ప్రజలు వీధి కుక్కల పిచ్చి కుక్కల బారిన పడకుండా మున్సిపల్ అధికారులు చూడాలని ఈరోజు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన ధర్నా నిర్వహించి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అంకిరెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని 42 వార్డులలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పిల్లలను వృద్ధులను విచక్షణారహితంగా కరుస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారు. గతంలో అనేకమంది వీధి కుక్కల బారిన పిచ్చి కుక్కల బారిన పడి హాస్పిటల్ పాలు అయినారు డంపు యార్డ్ దగ్గర కుక్కల వృద్ధి నియంత్రణ కేంద్రాన్ని మున్సిపల్ అధికారులు ఒక కోటి రూపాయలతో ప్రజాధనాన్ని ఖర్చు చేసినారు కానీ అది ఇప్పుడు నిరుపయోగంగా పడి ఉంది ఈ సమస్యలపై ధర్నా నిర్వహించి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అంకిరెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం మున్సిపల్ అసిస్టెంట్



కమిషనర్ గారు మాట్లాడుతూ పది రోజులలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

పది రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని ప్రజలను సమీకరణ చేసి మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసి మున్సిపల్ కౌన్సిల్ను కూడా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్. ధనుంజయ్ సిపిఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్. సిపిఐ ఏఐటియుసి నాయకులు ఖలీల్ కరిముల్లా హుస్సేన్ సా దానం కలాం రహీం సిద్దయ్య. నాగ స్వామి సుబ్బమ్మ. ఈశ్వరమ్మ లక్ష్మీదేవి. వరాలు తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయాలి

**-ఉమ్మడి జిల్లాలోని చెరువులను నింపేలా కార్యాచరణ చేపట్టాలి.**

**-ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 25: భారీ వరద శ్రీశైలం రిజర్వాయర్ కు వస్తుండటంతో రిజర్వాయర్ నీటిమట్టం 854 అడుగులు చేరడంతో పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి నీటిని విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సమితి కార్యాలయంలో మాట్లాడుతూ... తుంగభద్ర, కృష్ణా నదుల ద్వారా శ్రీశైలం ప్రాజెక్టుకు వరద భారీగా వస్తుండంతో రాయలసీమ రైతాంగం ఆనందంగా వున్నారని అన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి రాయలసీమలోని రిజర్వాయర్లకు నీటిని విడుదల చేసేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని చెరువులకు నీటి విడుదల ఎలాంటి జాప్యం లేకుండా చెరువులు నింపేలాగా కార్యాచరణ చేపట్టాలని బొజ్జా కోరారు. ఉమ్మడి కర్నూలు జిల్లా, కడప జిల్లాలకు సంబంధించిన కే సి కెనాల్, ఎస్ ఆర్ బి సి, తెలుగు గంగ, హంద్రీ నీవా ప్రాజెక్టుల సాగునీటి విడుదల పై సాగునీటి సలహా మండలి సమావేశం ఏర్పాటు చేసి సాగునీటి వీడుదల షెడ్యూల్ ప్రకటించాలని బొజ్జా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, సౌదాగర్ ఖాసీం మియా, భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్, మహమ్మద్ పర్వేజ్, మనోజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, పరిశ్రమల భూసేకరణ పూర్తిచేయండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 25:
జిల్లాలో జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, పరిశ్రమలు ఇతర భూసేకరణకు సంబంధించి ప్రతిపాదనలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పెండింగ్ లో ఉన్న భూసేకరణపై జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ తో కలిసి రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ ఏ పద్మజ, ఆర్డీవోలు మల్లికార్జున రెడ్డి, ఎం దాసు, మహేశ్వర్ రెడ్డిలు, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, నేషనల్ హైవే పిడి గోవర్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 340 సి ప్యాకేజీ 4 కింద జూపాడుబంగ్లా, పాములపాడు, నందికొట్కూరు, ఆత్మకూరు మండలాలు మీదుగా వెళ్లే రహదారి



భూసేకరణకు సంబంధించి 75.47 ఎకరాలు పెండింగ్లో ఉందని... ఇందుకు సంబంధించి తాసిల్దారుల నుండి క్లెయిమ్స్ తెప్పించుకొని నిశితంగా పరిశీలించి ప్రతిపాదనలు పంపవాలని ఆర్డిఓలను ఆదేశించారు. 167 కె ఒకటవ ప్యాకేజీ క్రింద (నంద్యాల నుండి జమ్మలమడుగు వరకు) నంద్యాల, గోస్పాడు, దొర్నిపాడు, కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ, సంజామల మండలాల మీదుగా వెళ్లే రహదారి సంబంధించి పెండింగ్ లో ఉన్న అవార్డ్స్ ను త్వరితగతిన పాస్ చేయాల్సిందిగా నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. 167 కె ప్యాకేజ్ 4 కింద 5 మండలాలు 22 గ్రామాలకు చెందిన 177 ఎకరాల క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నాయని ఇందుకు సంబంధించి తాసిల్దారుల నుండి నివేదికలు తెప్పించుకొని సమర్పించాలని ఆర్డీవోలను ఆదేశించారు. 167 కె ప్యాకేజీ - 5 కింద నల్లకాలువ నుండి వెలుగోడు వరకు 3ఎ ప్రతిపాదనలను ఏపీఆర్డిసి కార్య నిర్వహణ అధికారి నుండి ప్రతిపాదనలు తెప్పించుకోవాలని భూసేకరణ అధికారులను ఆదేశించారు.రోడ్లు భవనములు సంబంధించి రహదారుల విస్తరణ, రైల్వే ప్రాజెక్టులు, సిమెంట్ పరిశ్రమలు, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్, చుక్కల భూములు, అన్యాక్రాంత భూములు తదితరాలకు సంబంధించిన ప్రతిపాదనలు, నివేదికలను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులు, ఆర్డీవోలను ఆదేశించారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన పీడీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ఎం. డీ రఫీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 25:
నంద్యాల పట్టణంలో టెక్కీ మున్సిపల్ హై స్కూల్ లో నేడు పీడీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ఎం .డీ రఫీ తన బృందం తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటు అయ్యిన ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కింద విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా



చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి మొదటి తరగతి నుంచి ఐదో తరగతి వరకు 5 రూపాయల 88 పైసలు కేటాయించింది ఆరు నుంచి పదవ తరగతి వరకు 8 రూపాయల 57 పైసలు కేటాయించింది దీనిపై దృష్టి ఉంచి ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు పది రూపాయలు 6 నుంచి 10వ తరగతి వరకు 15 రూపాయలు పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు నీటి సరఫరా లేక పరిశుభ్రపు లేని మంచినీళ్లను త్రాగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలలో ఆరో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఉన్నవాటిని మరమ్మత్తు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. గతంలో నాడు నేడు లో జరిగిన అవినీతి కుంభకోణాన్ని విచారణ చేసి అవినీతికి పాల్పడిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకునేలా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి బాలాజీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షాహిద్ పట్టణ నాయకులు చందు ధను వీరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ.

**-జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 25:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై గత రెండు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా నంద్యాల పట్టణ పరిధిలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఈ డ్రైవ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా నంద్యాల పట్టణంలో నంబర్ ప్లేట్ లేని 52 మోటార్ సైకిళ్ళను సీజ్ చేసి మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జరిమాన



విధించడం జరిగింది. అనంతరం వారు సదరు వాహనానికి సంబంధించిన నంబర్ ప్లేట్ తెచ్చిన తర్వాత వాహన ధ్రువపత్రాలను పరిశీలించి సదరు వాహనాలను సంబంధిత వ్యక్తులకు అప్పగించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ నంద్యాల జిల్లా అంతట ఈ స్పెషల్ డ్రైవర్ నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ వారి వెహికల్ కు సంబంధించిన నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని మరియు మోటర్ వెహికల్ పై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మరియు ఫోర్ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని మరియు రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని జిల్లా ఎస్పీ ప్రజలకు తెలియజేశారు.

### ఇండియా కూటమితో పొత్తు కోసమే

# జగన్ ఢిల్లీకి వెళ్లారు.!

### -మంత్రి పయ్యావుల కేశవ్



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 25:
ఇండియా కూటమితో పొత్తు కోసమే వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీకి వెళ్లినట్లుగా ఉందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఢిల్లీ నుంచి అమరావతికి వచ్చిన జగన్ ఇక అసెంబ్లీకి రావాలని సూచించారు. అసెంబ్లీ వద్ద ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ... జగన్ ఢిల్లీ నుంచి అమరావతికి వచ్చారని, ఇక శాసన సభకు వస్తే బాగుంటుందన్నారు. జగన్ ఢిల్లీ వేదికగా చెప్పిన రాజకీయ హత్యలకు సంబంధించిన వివరాలు సభలో పెట్టాలన్నారు.
ఈ అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు లేవంటూ ఢిల్లీ రోడ్లపై గగ్గోలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. అలాంటిది ఏమైనా ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలన్నారు. ఈ అంశంపై ఇవాళ శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

# జగన్.. అసెంబ్లీకి వచ్చి ఆ పేర్లు చెప్పే దమ్ము లేదా.?

### -ఏపీ హోంమంత్రి వంగలపూడిఅనిత



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 25:
రాష్ట్రంలో ఇప్పటికీ తెదేపా కార్యకర్తలపై దాడులు కొనసాగుతున్నాయని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తూ దిల్లీ వీధుల్లో సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని వైకాపా అధ్యక్షుడు జగనను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంత్రి నారా లోకేశ్ రెడ్బుక్ గుర్తొస్తే ఆయనకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో అనిత మాట్లాడారు."రాష్ట్రంలో 36 హత్యలు జరిగాయని ఢిల్లీలో జగన్ అబద్ధాలు చెప్పారు. హత్యకు గురైనవారి పేర్లు అడిగితే ఆయన చెప్పలేకపోయారు. అసెంబ్లీకి వచ్చి ఆ పేర్లు చెప్పే దమ్ము జగన్కు లేదా? అసెంబ్లీలో అడగకుండా దిల్లీలో మాట్లాడితే ఏం లాభం? రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆయన కుట్ర చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలా ప్రవర్తించారో మర్చిపోయారా? శాంతిభద్రతల గురించి మాట్లాడే హక్కు ఆయనకు ఉందా?. హోంమంత్రిగా జగన్ న్ను అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నా. హత్యల వివరాలు అందిస్తే తగిన విచారణ చేయిస్తాం. తప్పుడు వివరాలు ఇచ్చినట్టు తేలినా చర్యలు తీసుకుంటాం.

# మహానంది అరటికి దేశవ్యాప్త గుర్తింపుకు తీసుకువస్తాం

### -చెంచుగూడెంలో సమస్యలను పరిష్కరిస్తాం. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





ఆంధ్ర ప్రగతి మహానంది, జులై 25:
మహానంది మండలంలో సాగుచేసే సుగంధం అరటికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో బనానా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని సందర్శించి అరటి ఉత్పత్తి దారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ మహానంది సుగంధ అరటికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకవచ్చి జియో ట్యాగింగ్ కోసం ప్రయత్నిస్తామన్నారు. అరటి రైతులు తమ అనుభవాలకు తోడు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించుకోవాలని కోరారు. పండించిన అరటి పంటలకు ఏపీ ఎక్స్‌పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా మార్కెటింగ్ కు కృషి చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న అరటి పంటలకు వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్ వచ్చేలా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. రైతులు కోరిన 2 లక్షల వరకు పంట రుణాల పరిమితిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు.
అల్లీనగరం గ్రామంలో అరటి తోటలను, బుక్కాపురం పంచాయతీ శ్రీనగర్‌లో పసుపు పంటను కూడా కలెక్టర్ సందర్శించి సాగు ఖర్చులు, పంట సాగు విధానాలను రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన క్షేత్రస్థాయి అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ఆధునిక పద్ధతులను తెలియజేయడంతో పాటు పంట దిగుబడి నాణ్యత పెంచేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.
అనంతరం మహానందిలోని చెంచులక్ష్మి గూడెం వద్దకు చేరుకొని మామిడితోట చేపట్టిన గిరిజన రైతులతో ముచ్చటిస్తూ... మామిడి తోటలోని అంతర్గత పంటలను ఆదాయం వచ్చేలా వేసుకోవాలన్నారు. మీ పిల్లలు ఏమి చదువుతున్నారు, ఎలా ఉన్నారు అంటూ వివరాలు అడిగారు. పాఠశాలల్లో ఫీజులు అడుగుతున్నారని గిరిజన మహిళలు తెలుపగా తాను మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెంచుగూడెంలో ఆర్ఓఎఫ్ఆర్ కింద మిగిలిన రైతులకు పట్టాల పంపిణీకి, విద్యుత్ కనెక్షన్ కు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ గిరిజనులతో అన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ కింద డ్వామా ఏర్పాటు చేసిన ఫారం పాండ్‌లను కలెక్టర్ పరిశీలిస్తూ రెండు ఎకరాలకు ఒక్కొక్క ఫారం ఫండ్ త్రవ్వుకునేలా చర్యలు తీసుకోవాలని ఏపీడిని కలెక్టర్ ఆదేశించారు. చెంచుగూడెంలో పొలం గట్టు చుట్టూ ఇచ్చిన కొబ్బరి మొక్కలను సంరక్షించి పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జగన్ తాడేపల్లిప్యాలెస్ గుట్టును ఎన్ డి ఏ ప్రభుత్వం విప్పుతోందా.?



ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 25:
ముఖ్యమంత్రి హోదాలో జగన్ తాడేపల్లిలోని సొంత ఇంటినే క్యాంపు ఆఫీసుగా మార్చేసుకొని సకల రాజభోగాలు అనుభవించారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో సకల ఆడంబరాలు, వసతులు కల్పించుకున్నారు. సచివాలయానికి వెళ్లకుండానే ఇంటి నుంచే వ్యవహారం నడిపించారు. ముఖ్యమంత్రి భద్రత కోసం ఎంత ఖర్చు చేసినా ఎవరూ తప్పుపట్టరు. కానీ ఆడంబరాల పేరిట జగన్ తన ఇంటి పరిసరాలను, ఇంట్లోని మౌలిక వసతులను అత్యంత ఖరీదైనవిగా మార్చుకున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన ఏడాదే... 2019లో రోడ్లు భవనాల శాఖ ఆయన ఇంటికి అదనపు ఏర్పాట్ల పేరిట 250 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. 2020లో మరో 120 కోట్లు ఖర్చు పెట్టింది. తన ఇంటిపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చుపై బయట చర్చ జరుగుతోందని భావించిన జగన్ నిధుల విడుదలకు సంబంధించిన జీవోలు బయటకు రాకుండా చేశారు. దీంతో తాడేపల్లి ఇంటిపై పెట్టిన 28 కోట్ల రూపాయల ఖర్చులో 13 కోట్లకు సంబంధించిన జీఓలు ఇవ్వలేదు.వీవీఐపీ సెక్యూరిటీ ఏర్పాట్ల పేరిట ఆర్అండ్‌బీతో అడ్డగోలుగా నిధులు ఖర్చు పెట్టించారు. 2022లో 8 కోట్లు, 2023లో 6 కోట్లు, ఆయన హయాంలో చివరి ఏడాది 2024లో 3.50 కోట్లు ఖర్చు చేశారు.తాడేపల్లి ప్యాలెసలో వివిధ రకాల హంగులు, ఆర్భాటాలు, సెట్టింగుల పేరిట ఆర్అండ్‌బీతో ఈ మేరకు వ్యయం చేయించిట్లు తెలిసింది. నిధులు భారీగా ఖర్చు పెట్టడానికి నిబంధనలు, మార్గదర్శకాలు అడ్డున్నా ముఖ్యమంత్రి కావడంతో అధికారులు అత్యుత్సాహం చూపారు. సీఎం ఇంటిచుట్టూనే మరో ప్రపంచాన్ని నిర్మించే ప్రయత్నం చేయడం కోసం గత ఐదేళ్ల కాలంలో మొత్తం 45.54 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిసింది. ఇందులో 15 కోట్ల వ్యయానికే ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చారు. మిగిలిన వ్యయానికి సంబంధించి మెమో, ఇతర రూపాల్లో ఉత్తర్వులు ఇచ్చి నిధులు మంచినీళ్లప్రాయంలా ఖర్చు పెట్టారు. ఖరీదైన సోఫాలు, కుర్చీలు, వీడియో, టెలీకాన్ఫరెన్స్ పరికరాలు, ప్లాస్మా, 85 ఇంచుల ఓఎల్ఈడీ టీవీలు, ప్రీమియం కేటగిరీకి చెందిన ఆపిల్ కంప్యూటర్లు, ఇతర సామగ్రిని క్యాంపు ఆఫీసుకు సమకూర్చిపెట్టారు.తాడేపల్లిలో జగన్ నివాసం కొత్తదే. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడే ఎన్నికల ముందు 2019లో గృహప్రవేశం చేశారు. కోట్లాది రూపాయల వ్యయంతో అందమైన ప్యాలెస్ నిర్మించుకున్నారు. అదే ఏడాది అధికారంలోకి వచ్చాక తన ఇంటిని క్యాంపు ఆఫీసుగా మార్చుకున్నారు. ఆ తర్వాత మూడు రాజధానుల డ్రామాను తెరమీదకు తీసుకొచ్చారు. అమరావతిలోని సచివాలయానికి వెళ్లకుండానే ఇంటినే ముఖ్యమంత్రి కార్యాలయంగా మార్చేశారు. జగన్ ఆదేశాలతో ఆయన నివాసం, క్యాంపు ఆఫీసు, దాని పరిసరాలను అభివృద్ధి చేసేందుకు నాటి ఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు, ఇంజనీరింగ్ అధికారులు ఎక్కడాలేని ఉత్సాహం కనబరిచారు. జగన్ చెప్పినవి, చెప్పని పనులు కూడా చేసి పెట్టారు. జగన్ కూడా తనకు ఎక్స్‌ట్రార్డినరీ సరంజామా ఉండాలని షరతులు విధించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఆర్అండ్‌బీ ఉన్నతాధికారి సూచనతో నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కనపెట్టి అడ్డగోలుగా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టారు. నిజానికి ముఖ్యమంత్రి నివాసానికి భద్రత నిమిత్తం, ఇతర అవసరాల పేరిట ఎంత ఖర్చు చేయాలన్నదానికి నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. అయితే ఆర్అండ్‌బీలో చక్రం తిప్పిన ఓ ఉన్నతాధికారి జగన్ సేవలో తరించిపోయారు. బిల్డింగ్ విభాగంలో ఉన్న సొమ్మంతా ఊడ్చేశారు. వీవీఐపీ ఏర్పాట్ల పేరిట గుట్టుగా ఉత్తర్వులు ఇచ్చారు. ఆయన తర్వాత ఆర్అండ్‌బీకి వచ్చిన ఓ జూనియర్ అధికారి కూడా జగన్ సేవలో తరించేందుకు తాపత్రయపడ్డారు. లిజగన్ తన తాడేపల్లి ప్యాలెస్ నిర్మాణం కోసం ఎంత ఖర్చు పెట్టుకున్నారో ఎవ్వరికీ తెలియదు. కానీ ఆ ఇంటికి అదనపు హంగులు, రక్షణ ఏర్పాట్లు, సెట్టింగ్‌ల పేరిట ప్రభుత్వం 45.54 కోట్లపైనే ఖర్చు పెట్టింది.
జగన్ ఇప్పుడు అధికారంలో లేరు. ఎన్నికల్లో ఆయన పార్టీ ఘోరంగా ఓడిపోయింది.
ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. కనీసం ప్రతిపక్షహోదా దక్కించుకునే సీట్లు కూడా జగన్‌కు రాలేదు. దీంతో ఆయన ప్రతిపక్షనేత కూడా కాదు. సాధారణ ఎమ్మెల్యేగానే ఉండాల్సిన పరిస్థితి. ఆంధ్రప్రదేశ్ పేమెంట్ ఆఫ్ శాలరీస్, పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్క్వాలిఫికేషన్స్ యాక్ట్-1953 ప్రకారం జగన్ తన ఇంట్లో, క్యాంపు ఆఫీసులో ప్రభుత్వ ఖర్చుతో సమకూర్చుకున్న చరాస్తులన్నింటిని వెనక్కి ఇచ్చేయాలి. వాటిని సొంత ఆస్తులుగా వాడుకోవడానికి వీల్లేదు. ప్రభుత్వ సొమ్ముతో కొనుగోలు చేసిన ఏ వస్తువునూ తన వద్ద ఉంచుకోకూడదని చట్టంలోని రెండో క్లాజులో స్పష్టంగా ఉంది. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చి పది రోజులు గడుస్తున్నా జగన్ ప్రభుత్వ ఆస్తితో జల్సా చేస్తున్నారు. కోట్లు విలువచేసే ఫర్నీచర్, టెక్నికల్, డిజిటల్ ఎక్విపమెంట్, ఇతర పరికరాలను ఆయన వాడుకుంటున్నారు. తన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఆయన మీటింగ్‌లు పెట్టుకొని వాటిని వాడుకుంటున్నారు. విలువలు, పద్ధతుల గురించి పదేపదే ఉపన్యాసాలు ఇచ్చే జగన్‌కు.. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ప్రభుత్వ ఆస్తులను తిరిగి ఇచ్చేయాలన్న ఆలోచన రాలేదా? పార్టీ ఆఫీసును మూసేసి, క్యాంపు ఆఫీసు వేదికగా ప్రభుత్వ వనరులను వాడుకోవడంపై రాజకీయ పార్టీలు, ప్రజలు తీవ్ర అభ్యంతరం చెబుతున్నారు. కొత్తగా నిర్మించిన జగన్ ఇంటికి అల్యూమినియం కిటికీలు, దృఢమైన చెక్క తలుపుల ఏర్పాటుకు 12 కోట్లు ఖర్చు చేశారు.జగన్ 2019లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే ఆయన నివాసం వద్ద 3.66 మీటర్ల రహదారి (పొడవు 1.33 కి.మీ.)ని 10 మీటర్లు వెడల్పు చేసేందుకు రూ.52 కోట్లు ఖర్చు చేశారు.జగన్ రక్షణ కోసం ఆయన ఇల్లు, పరిసరాల్లో తదుపరి చర్యలకు 180 కోట్లు ఖర్చుపెట్టారు. ఇంటి వద్దే ప్రత్యేక హెలీప్యాడ్, దానికి ఫెన్సింగ్, అప్రోచ్ రోడ్ నిర్మాణం కోసం రూ.99 లక్షలు, హెలీప్యాడ్ వద్ద గార్డ్ రూమ్, ఇతర సదుపాయాల కోసం రూ.83లక్షలు, సీఎం నివాసం వద్ద పర్మినెంట్ బ్యారికేడింగ్ ఏర్పాటుకు 97 లక్షలు, సీఎం ఇంటికి సమీపంలోనే పోలీసబారెక్ సదుపాయాలకోసం రూ.90లక్షలు, సెక్యూరిటీ పోస్ట్, సెక్యూరిటీ గేట్లు, క్యాబిన్‌ల ఏర్పాటుకు రూ.88లక్షలు ఖర్చు చేశారు.అత్యాధునిక విద్యుత్ వ్యవస్థ, లైట్లు, సీసీటీవీ సదుపాయం, యూపీఎస్ ఏర్పాటు కోసం రూ18 కోట్లు ఖర్చు పెట్టారు. అత్యా?ధునిక విద్యుత్ టాన్స్‌ఫార్మర్, హెచ్‌టీ లైన్, ఆధునిక లైటింగ్ సిస్టమ్‌కు అదనంగా మరో 97 లక్షలు కేటాయించారు.అత్యాధునిక ఏసీల ఏర్పాటుకు 36 కోట్లు ఖర్చు పెట్టారు. జగన్ ఇంటితో పాటు క్యాంపు ఆఫీసు బయట లైటింగ్ కోసం రూ 95 లక్షలు ఖర్చు చేశారు. హైదరాబాద్ సచివాలయంలోని ఎల్‌బ్లాక్‌లో ఉన్న యూపీఎసను తొలగించి దాన్ని జగన్ ఇంట్లో ఏర్పాటు చేశారు. ఇందుకు 88లక్షలు ఖర్చు చేశారు.
ప్రజాదర్బార్ ఏర్పాటు పేరిట 82.50 లక్షలు కేటాయించారు. అయితే ఆ నిధులను ఇతర అవసరాలకు ఖర్చు పెట్టినట్లు తెలిసింది.
క్యాంపు ఆఫీసులో తాత్కాలికంగా పీవీసీ రూఫ్స్ (షెడ్లు), మొబైల్ టాయిలెట్స్, కూలర్‌ల కొనుగోలుకు రూ85 లక్షలు ఖర్చుపెట్టారు.
భద్రత చర్యల్లో భాగంగా వ్యాకట్టర్ ఏర్పాటు పేరిట ప్రైవేటు భూమిని సేకరించారు. ఈ భూమికి పరిహారంగా 3.25 కోట్లు విడుదల చేశారు.
క్యాంపు ఆఫీసులో అత్యాధునిక వీడియో కాన్ఫరెన్స్, టెలీకాన్ఫరెన్స్ సిస్టమ్‌ల కోసం 39 కోట్లు ఖర్చుపెట్టారు. 85 ఇంచీల ఓఎల్ఈడీ టీవీల కొనుగోలుకు కోటిన్నరదాకా ఖర్చుపెట్టినట్లు తెలిసింది.ఐప్యాడ్‌లు, ల్యాప్‌టాపలు, ఇతర డిజిటల్ ఎక్విపమెంట్ కోసం మరో 87లక్షలు ఖర్చు చేసినట్లు బిల్లులు పెట్టినట్లు సమాచారం.
క్యాంపు ఆఫీసు, ఇంట్లో అవసరాల నిమిత్తం వీవీఐపీ ఏర్పాట్ల పద్దు కింద 45 కోట్ల విలువైన సోఫాలు, కుర్చీలు, రిక్లైనర్‌లు, లాంజ్ సోఫాలు సమకూర్చినట్లుగా ఆర్అండ్‌బీ అధికార వర్గాలు చెబుతున్నాయి.క్యాంపు ఆఫీసు పరిధిలో జరిగే సమావేశాల కోసం 17 కోట్ల విలువైన టేబుల్స్, ఇతర ఫర్నీచర్‌నుసమకూర్చినట్లుగా ఆర్అండ్‌బీ లెక్కలు చెబుతున్నాయి.ఆలయాల సెట్టింగ్‌ల పేరిట30 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది.
క్యాంపు ఆఫీసులో కళాప్రదర్శనలు, ఇతర ఆర్భాటాల పేరిట 160 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం.
జగన్ ఇంటి చుట్టూ ఉన్న రహదారిని విస్తరించడం కోసం పేదల ఇళ్లను ఖాళీ చేయించారు. వారికి పరిహారం కింద 7.67 కోట్ల రూపాయలను ఆర్అండ్‌బీతో ఇప్పించారు.
జగన్ తాడేపల్లి ప్యాలెసపై గత ప్రభుత్వం 450 కోట్లు ఖర్చు చేసిందని అంచనా. వాస్తవంలో ఈ లెక్క మరింత ఉండే అవకాశం ఉందని సీనియర్ అధికారులే చెబుతున్నారు. ఆ ఖర్చుతో ప్రభుత్వమే సొంతంగా ముఖ్యమంత్రి కోసం ఓ అద్భుతమైన నివాసం నిర్మించే అవకాశం ఉంది. అయితే జగన్ కోరారని అధికారులు అడ్డగోలుగా ఖర్చు పెట్టారు. కొత్త ప్రభుత్వం ఈ విషయంపై దృష్టిపెట్టాలని సీనియర్ అధికారులు కోరుతున్నారు. సీఎం క్యాంప్ ఆఫీసుకు నిబంధనల ప్రకారం ఎంత ఖర్చు చేయాలి? జగన్ ప్రభుత్వంలో ఎంత ఖర్చు పెట్టారు? అన్న విషయాన్ని నిగ్గుతేల్చాలని కోరుతున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి ప్రజాధనాన్ని ఏ మేరకు దుర్వినియోగం చేశారో గుర్తించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ దిశగా కొత్త ప్రభుత్వం అడుగులు వేస్తుందా?